
manachourasta
# మన చౌరాస్తా
The Complete News way

సంపుటి : 01 | సంచిక : 182 | బుధవారం | 18.12.2024



ముచ్చటగా మూడోసారి
సినిమా పేజీలో...






# బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

## అసెంబ్లీలో నేతల మాటల యుద్ధం..!

- లగచర్ల ఘటనపై లడాయి
- ఈ కార్ రేసింగ్‌పై రగడ
- అప్పుల కుప్పలపై తలో మాట

2 లో


విపక్షాల ఆందోళనలతో అసెంబ్లీ సమావేశాలు వేడెక్కాయి. లగచర్ల లడాయితో తెలంగాణ అసెంబ్లీ సెషన్స్ షేక్ అయ్యాయి. అప్పులపై హరీశ్‌రావు, భట్టి విక్రమార్క మధ్య డైలాగ్ వార్ కొనసాగింది. నిరసనల మధ్యే మూడు కీలక బిల్లులకు సభ ఆమోదం తెలుపగా.. కక్ష సాధింపు చర్యలను ప్రజలను హర్షించరని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

- హైదరాబాద్, మన చౌరాస్తా



General News



# బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

## అసెంబ్లీలో నేతల మాటల యుద్ధం..!





- లగచర్ల ఘటనపై లడాయి
- ఈ కార్ రేసింగ్‌పై రగడ
- అప్పుల కుప్పలపై తలో మాట

**హైదరాబాద్, మన చౌరాస్తా:** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌ల హోరు కొనసాగింది. అప్పులపై హరీశ్‌రావు , భట్టి మధ్య మాటల యుద్ధమే జరిగింది. లగచర్ల రైతుకు సంకెళ్లు వేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నల్ల చొక్కాలతో అసెంబ్లీకి వచ్చారు. చేతికి సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. అసెంబ్లీలో కూడా లగర్ల ఘటనపై చర్చకు పట్టుబట్టారు బీఆర్ఎస్ సభ్యులు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో సభలో దుమారం రేపారు. అరెస్ట్ అయిన లగచర్ల రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తీరుపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్‌కు లేదంటూ మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే ఎంతో మంది రైతులకు బేడీలు వేశారని మంత్రి సీతక్క ప్రశ్నించారు. లగచర్ల ఘటనలో అధికారులను సస్పెండ్ చేశామన్నారు.

బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసిన ఘటనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అప్పటి ఫొటోలు చూపించారు. అంతకు ముందు క్వశ్చన్ అవర్‌లో అప్పులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్షా 27 వేల 208 కోట్ల అప్పు చేసిందన్నారు హరీశ్‌రావు. ఎఫ్ఆర్‌బీఎం కింద 51 వేల 277 కోట్ల అప్పు తెచ్చిందన్నారు. అప్పుల పరంపరం ఇలానే కొనసాగితే 5 ఏళ్లలో అయ్యే రూ. 6 లక్షల 36 వేల కోట్ల అప్పు అవుతుందన్నారు హరీశ్‌రావు. తాము బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామన్నారు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క. ఈ విషయంపై ప్రత్యేక డిబేట్ పెడదామన్నారు.

అప్పులపై ఆర్థిక మంత్రి సభను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు హరీశ్‌రావు. అప్పులు, వడ్డీలపై హరీశ అబద్ధాలు ఆడుతున్నారంటూ కౌంటర్ ఇచ్చారు భట్టి విక్రమార్క. విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే మూడు బిల్లులకు ఆమోదం తెలిపింది అసెంబ్లీ. స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లుతో పాటు యూనివర్సిటీల చట్టసవరణ బిల్లు.. జీఎస్టీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర బీజేపీ నిరసనకు దిగింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసింది. కౌలు రైతులకు రుణాలు, పట్టాలు ఇవ్వాలని సీపీఐ డిమాండ్ చేసింది.


ఫార్ములాఈ కార్ రేసింగ్‌పై రగడ

ఫార్ములాఈ కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్‌తో పాటు బాధ్యులపై చర్యలుంటాయన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు.. తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెంచాయి. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ ఇచ్చిన అనుమతిని ఏసీబీకి పంపాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. ఏసీబీ విచారణలో కేటీఆర్ సమాధానాలు చెప్పాలని పొంగులేటి అన్నారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. వారికీ వీరికి కాదు అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు సమాధానం చెప్పడానికి తాను సిద్ధమన్నారు. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో సభలో చర్చపెడితే కేటీఆర్ సమాధానం చెబుతానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు ఎమ్మెల్యే వివేకానంద. బీఆర్ఎస్ లీడర్ల కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు దిగుతుందన్నారు. కేటీఆర్‌ను జైల్లో పెట్టాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతల అరెస్టులు తప్పవని కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. అయితే కక్ష సాధింపు చర్యలను ప్రజలను హర్షించరని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.



## మల్లన్న కళ్యాణానికి రావాలని సీఎంకు ఆహ్వానం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి కల్యాణోత్సవానికి రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం అసెంబ్లీలో సీఎం కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రాలను, తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కూడా ఆలయ నిర్వాహకులు మల్లన్న కల్యాణోత్సవానికి ఆహ్వానించారు. అంతకుముందు ఆలయ అధికారులు మంత్రి సురేఖను హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని నివాసంలో కలిసి, కొమురవెల్లి మల్లన్న కల్యాణానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈవో బాలాజీ, అర్చకులు పాల్గొన్నారు.



### సోమేశ్వరాలయంలో ఆరుద్రోత్సవం

**జనగామ జిల్లా పాలకుర్తి లోని చారిత్రక సోమేశ్వరాలయంలో మంగళవారం రాత్రి ఆరుద్రోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు . అర్చకులు 108 లీటర్ల ఆవుపాలతో స్వామివారికి అభిషేకం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు డివిఆర్ శర్మ , అనిల్ శర్మ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.**

**– పాలకుర్తి, మన చౌరాస్తా**

## ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు రద్దు చేయాలి

**బెల్లంపల్లి, మన చౌరాస్తా** : కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 నుండి కోటి సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూసీ పేరిట రిజర్వేషన్లు కల్పించి బీసీలకు అన్యాయం చేయడం సరికాదన్నారు.

Local News




# ప్రాధాన్యతా రంగాలకు రుణాలు

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ) అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ అర్బన్, అర్బన్ లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 202425 సంవత్సరానికి లక్ష్యం రూ. 4569.48 కోట్లు కాగా, రెండో త్రైమాసికానికి రూ. 2096.98 కోట్లతో 45.89 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 52.55 శాతం, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 50.06 శాతం, ప్రాధాన్యత రంగాలకు 43.13 శాతం మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.87 కోట్లకు గాను 1745.13 కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.74 కోట్లు కాగా, రూ. 347.17 కోట్లతో 66.29 శాతంగా మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో డీఆర్డీఏ వసంత, ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ విభాగాల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్లు పాల్గొన్నారు.

# జేఏసీ చైర్మన్‌గా నర్సయ్య పంతులు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణంలోని వాసవీ గార్డెన్‌లో మంగళవారం ముస్త్యాల బాలనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేర్యాల రెవిన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్‌గా దొమ్మాట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వకులాభరణం నర్సయ్య పంతులును ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో టీఆర్ఎస్, సీపీఎం, టీడీపీ అఖిల పక్ష ముఖ్య నాయకులుపాల్గొన్నారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ డివిజన్ కోసం పార్టీలకతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రెవిన్యూ డివిజన్ కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కొట్లాడవలసిన అవసరం ఉందని చేర్యాల అంటే రెండు లక్షల జనాభా కలిగిన ప్రాంతమని ప్రభుత్వం గుర్తించడానికి అర్హత ఉందనిఅన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా చేర్యాల ప్రాంత ప్రజలు జేఏస్ గా ఏర్పడి అంచలంచలుగా అనేక పోరాటాలు నిర్వహించారని చేర్యాల ప్రాంతం ప్రజల బలమైన కోరిక ఈ రెవెన్యూ డివిజన్ అని దీన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉన్న రాజకీయ నేతలు అందరూ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ సభలో రెవిన్యూ డివిజన్ ఇస్తామని హామీ ఇచ్చారాని, మిగతా రాజకీయ పార్టీల నాయకులందరూ హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారంలోకి వచ్చాక దాన్ని మరచిపోయారని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. చేర్యాల ప్రాంతంలో ఉన్న మేధావులను, వివిధ కుల సంఘాలను, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయి పెద్ద ఎత్తున డివిజన్ వచ్చేంతవరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ ఎంపీపీలు మేడిశెట్టి శ్రీధర్, ఉల్లంపల్లి కరుణాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, కొముర‌ెల్లి మండల దేవస్థానం మాజీ చైర్మన్ మేక సంతోష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుకొంగరి వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, బండ కింద అరుణ్ కుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, రాంసాగర్ మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, టిడిపి అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల టౌన్ అధ్యక్షులు మంద యాదగిరి, ముస్త్యాల నాగేశ్వరరావు, జలి మల్లేశం, మల్లేశం పాల్గొన్నారు.





# గ్రూప్2 పరీక్షలు ప్రశాతం

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో గ్రూప్2 పరీక్షలు (పేపర్1, 2, 3, 4) సజావుగా జరిగాయని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసుల పర్యవేక్షణలో ప్రభుత్వ వాహనంలోకి ఎక్కించి, సీల్ వేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ అత్యంత జాగ్రత్తగా హైదరాబాదులోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరాం, ఏసీపీ పార్థసారథి, రీజనల్ కోఆర్డినేటర్ నర్సయ్య, టీజీపీఎస్సీ రూట్ అధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్పీని కలిసిన సీఐ

**బోథ్, మన చౌరాస్తా :** నూతనంగా బోథ్ సీఐ గా నియమితులైన ఏ వెంకటేశ్వర రావు మంగళవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బోథ్ సర్కిల్ పరిధిలో ఎలాంటి గంజాయి పండించడం కానీ, వర్తకం గాని, సేవించడం కానీ, నిర్వహించకూడదని జిల్లా ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు . బోథ్ సర్కిల్ పరిధిలో ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పిస్తూ, విద్యార్థులను మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని చైతన్య పరుస్తూ ఉండాలని సూచించారు. బోథ్ సీఐగా నియమితులైన ఏ వెంకటేశ్వరరావు గతంలో జీఆర్‌పీలో పనిచేశారు. 2009 బ్యాచ్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పోలీస్ వ్యవస్థలోకి అడుగుపెట్టి వివిధ పోలీస్ స్టేషన్లో నందు విధులను నిర్వర్తించి 2017 సంవత్సరంలో సీఐగా పదోన్నతి పొంది మహబూబాబాద్ సిసిఎస్, భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి లలో విధులను నిర్వర్తించి ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా బోథ్ కు వచ్చారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, బోథ్ ఎస్ఐ ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహా సభల

# పోస్టర్ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్, మన చౌరాస్తా :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ 43వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ఆ సంఘం నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. డిసెంబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేటలో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నాయకుడు కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టౌన్ సెక్రటరీ మిట్ట కార్తికేయ, సభ్యులు పాల్గొన్నారు.

General News



## లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ నిరసన

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమనవియా అణిచివేత విధానాలకు నిరసనగా మంగళవారం బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సొనల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరికాదన్నారు. యావత్ రైతాంగానికి అవమానం జరిగిందన్నారు. తక్షణమే రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. *- మన చౌరాస్తా, నెట్ వర్క్*








## అధ్యక్షా ఇది ప్రజల ఆకాంక్ష

■ **రెవెన్యూ డివిజన్‌పై గళం విప్పిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**బోథ్, మన చౌరాస్తా :** అధ్యక్షా రెవెన్యూ డివిజన్ కావాలనేది మా ప్రజల ఆకాంక్ష. అభివృద్ధి కావాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఒక్కటే మార్గమని ప్రజలు బోథ్ రెవెన్యూ డివిజన్ గురించి అసెంబ్లీలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ప్రస్థావించారు. మా నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన బోథ్ రెవెన్యూ డివిజన్ చేయాలని విన్నవించారు. ఆదిలాబాద్ వెళ్లాలంటే 100 కిలోమీటర్లు వెళ్లాలని విస్తీర్ణంలో చాలా పెద్దగా ఉందని దాన్ని దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఇచ్చిన హామీని నెరవేర్చాలని కచ్చితంగా బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా చేయాలని కోరారు. మాది మారుమూల ప్రాంతమైన గిరిజన ప్రాంతమని రోడ్డు సౌకర్యాలు, బస్సు సౌకర్యాలు తక్కువగా ఉంటాయని తెలిపి రేవంత్ రెడ్డిని రెవెన్యూ మంత్రి పొంగులేటీ శ్రీనివాస రెడ్డిని రెవెన్యూ డివిజన్ చేయాలని కోరగా, దీనిపై రెవెన్యూ మంత్రి సమాధానమిస్తూ ఫీజుబులిటీ ఉంటే కచ్చితంగా బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని అన్నారు.



## జనగామ మార్కెట్ చైర్మన్‌కు సన్మానం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** అఖిల భారత యాదవ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్దిరాజ్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం యాదవ సంఘం మంగళవారం జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ అధ్యక్షుడు కానిగంటి ముత్తయ్యను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్క సంతోష్ కుమార్ యాదవ్ , నక్క సిద్దులు యాదవ్, పెద్దటి శ్రీనివాస్ యాదవ్, చెరుకూరు శ్రీనివాస్ యాదవ్, పైయ్యావుల రాజు యాదవ్, పోతులకిష్టయ్య యాదవ్, మార్కసిద్దయ్య యాదవ్, గాదం శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించండి

**బోథ్, మన చౌరాస్తా :** ఇటీవల బజార్హత్నూర్ మండలం లోని డెడ్రా గ్రామంలో చిరుత పులి దాడిలో తీవ్ర గాయాలపాలై ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహిళ ను పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్. రిమ్స్ డైరెక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఆయన వెంట ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ చరణ్ గౌడ్ బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, ఆదిలాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షులు సామ రుపేస్ రెడ్డి, నేరడిగొండా మండల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీర్ సింగ్, బోథ్ మాజి ఎంపీటీసీ కురుమే మహేందర్ , జ్ఞానేశ్వర్ ఉన్నారు.



## సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

జనగామ, మన చౌరాస్తా : పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ అన్నారు. వార్డులో స్పెషల్ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజపాలనలో వచ్చిన్న లిస్ట్ ప్రకారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి నిర్వహించిన సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కమాలుద్దీన్, పిట్టల సతీష్, బెజడి కేశవులు, కందుల చంద్రకళ, కెమిడి స్వప్న తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో వేగం పెంచాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని బచ్చన్నపేటలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్ లు చేసే ఆన్‌లైన్ నమోదును క్లుప్తంగా పరిశీలించి, దరఖాస్తు దారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. గతంలో ఏదైనా గృహ పథకంలో లబ్ధి పొందారా? ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం ఎలా ఉంది? ఇల్లు నిర్మించుకోడానికి భూమి (స్థలం) అందుబాటులో ఉందా? స్థలం లబ్ధిదారుడి పేరు మీద ఉందా? కుటుంబ సభ్యుల పేరు మీద ఉందా? వంటి వివరాలపై ఆరా తీశారు.



# ముచ్చటగా మూడో సారి..

**మన చౌరాస్తా, సినిమా :** విజయ్ దేవరకొండ - రష్మిక జంట మరోసారి స్క్రీన్ మీద మెప్పించడానికి రెడీ అవుతోందా? అవుననే అంటున్నాయి ఫిల్మీ సర్కిల్స్. ఈ వార్తలో నిజానిజాలను పక్కనపెడితే గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలను గుర్తుచేసుకుంటున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న... వీరిద్దరి పేర్లను విడివిడిగా చెప్పినా.. కలిసి చెప్పినా కనిపించే చరిష్మా వేరు. అలాంటిది ఇప్పుడు వీరిద్దరు కలిసి ఇంకోసారి సినిమా చేయనున్నారనే వార్త మాత్రం ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. ప్రస్తుతం వీడీ 12 పనుల్లో బిజీగా ఉన్నారు విజయ్ దేవరకొండ. నెక్స్ట్ ఇయర్ స్టార్ట్ కాగానే వీడీ 14 పనులను షురూ చేస్తారు. పీరియడ్ డ్రామాగా తెరకెక్కనుంది వీడీ 14. రాయలసీమ నేపథ్యంలో సాగుతుంది ఈ మూవీ. ఆల్రెడీ రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో పుష్ప సినిమాలు చేసిన రష్మిక, వీడీ 14కి పర్ఫెక్ట్ గా సరిపోతారని భావిస్తుందట టీమ్. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని టాక్. అన్నీ పర్ఫెక్ట్ గా కుదిరితే మళ్లీ గీత గోవిందం, డియర్ కామ్రేడ్ మేజిక్ రిపీట్ అవుతుందని ఆశిస్తున్నారు అభిమానులు. గతంతో పోలిస్తే ఈ జంట ఇప్పుడున్న క్రేజ్ సినిమా ప్రీ రిలీజ్‌లో అద్భుతంగా కనిపిస్తుందన్నది టాక్.

# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

